
# కదిలిన గులాబీదండు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

- భారీ మెజార్టీతో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం
- ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట
- నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

కొల్చారం, నవంబర్ 2 : కొల్చారం మండలంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.. ఊరూరా డప్పుచప్పుళ్ల మధ్య నృత్యం చేస్తూ ఘనస్వాగతం పలికారు. మండలంలోని కొంగోడు, నాయిన్‌జలాల్‌పూర్, పోతిరెడ్డిపల్లి, అంసాన్‌పల్లి, వసురాంతండా, వెంకటాపూర్, పోతంశెట్‌పల్లి, అప్పాజిపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు**

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నదని బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా మండలంలో ప్రజలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడానికి కృషి చేశాం. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేసుకున్నాం. డంపింగ్‌యార్డులు నిర్మించుకున్నాం. వైకుంఠధామాలు కట్టుకున్నాం. 24 గంటలు ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు కుటుంబాలను ఆదుకునేందుకు రైతుబీమా వంటి పథకాలు అమలు జరుగుతున్నాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు.

**మెజార్టీ ఎంతన్నదే లెక్క : ఎమ్మెల్యే**

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో లేవు. కేసీఆర్ మూడోసారి సీఎంగా హ్యాట్రిక్ కొట్టడం ఖాయం. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు పక్కా అని.. మెజార్టీ ఎంతన్నదే లెక్క తేలాల్సి ఉందన్నారు. ఈ ప్రచారంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గౌరిశంకర్ గుప్తా, జడ్పీటీసీ మేఘమాల, ఎంపీపీ మంజుల, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, సర్పంచ్‌లు మంజుల, మన్నె శ్రీను, లంబాడి మోతి, నెల్లి కిష్టయ్య, నాగరాణి, వీరారెడ్డి, గోదావరి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల గౌడ సంఘం అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, ఆత్మ వైస్ చైర్మన్ శేఖర్, బీఆర్‌ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్‌రావు, ఆత్మ డైరెక్టర్ ఆంజనేయులు, ఏఎంసీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, ఎంపీటీసీలు ఉదయ వేమారెడ్డి, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ నాయకులు మోహియొద్దీన్, నాయకులు కాశీనాథ్, సోమ నర్సింహులు, సంతోష్ కుమార్, నాగేశ్వర్‌రావు, రవితేజరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, విజయభాస్కర్‌రెడ్డి, చిన్న రాయన్న, నాయిని వెంకటనర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి**

వెల్దుర్తి, నవంబర్ 2 : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమైందని, బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. గురువారం వెల్దుర్తికి విచ్చేసిన ఎమ్మెల్యే జడ్పీటీసీ రమేశ్ గౌడ్, మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, నాయకులతో కలిసి సమావేశమయ్యారు. మండలంలో చేపట్టాల్సిన ప్రచారం, పలువురు బాధ్యులను ఏర్పాటు చేసి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంపై నాయకులతో చర్చించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యమవుతాయని ప్రజలు విశ్వాసంగా ఉన్నారన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి భారీ మెజార్టీ ఖాయమని, నియోజకవర్గ నాయకులు పూర్తి సమన్వయంతో పని చేస్తున్నారన్నారు.

**కార్యకర్త కుటుంబానికి పరామర్శ**

వెల్దుర్తి పట్టణానికి చెందిన పార్టీ కార్యకర్త, మాజీ వార్డు సభ్యుడు ఈసారం వెంకటేశం తల్లి సుగుణ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వెంకటేశ్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంట నా యకులు కృష్ణాగౌడ్, శేఖగౌడ్, రమేశ్‌గుప్తా, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశం, శాఖారం శ్రీను, గంగాధర్, శ్రవణ్‌లతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

కొంగోడులో కదిలిన గులాబీ దండు



# నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం చేశాం

- జిల్లాలో రెండు చోట్ల నామినేషన్ కేంద్రాలు
- ఎన్నికల నియమావళి పక్కాగా అమలు
- ఇప్పటి వరకు రూ.1.41 కోట్ల నగదు పట్టివేత
- 26790 లీటర్ల మద్యం స్వాధీనం
- ఫిర్యాదులు 1950 టోల్‌ఫ్రీ నెంబర్‌కు చేయాలి
- సీ విజిల్ యాప్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చు
- ఓటింగ్ వంద శాతం పెంచేందుకు అవగాహన కల్పిస్తున్నాం
- ఓటర్లు ప్రలోభాలకు గురికావద్దు



సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణిప్రియదర్శిని

మెదక్, (నమస్తే తెలంగాణ) నవంబర్ 2 : మెదక్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికే అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.. నామినేషన్ల ప్రక్రియ నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు అన్ని ఏర్పాట్లు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేలా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. గురువారం మెదక్ కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ శుక్రవారం నుంచి అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయన పలు అంశాల గురించి వివరించారు. మెదక్ జిల్లాలో 4,37,015 మంది ఓటర్లు ఉన్నారన్నారు.జిల్లాలో 579 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అందులో మెదక్‌లో 274, నర్సాపూర్‌లో 305 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

మెదక్ నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2,15,043 ఉండగా, అందులో మహిళలు 1,12,218 మంది కాగా, పురుషులు 1,02,820 మంది ఉన్నారు. థర్డ్ జండర్లు ఐదుగురు ఉన్నారు. అలాగే పీడబ్ల్యూడీ ఓటర్లు 3839 మంది కాగా, 80 ఏండ్లకు పైబడిన వారు 2446 మంది ఉన్నారు. యువత ఓటర్లు 8098గా ఉన్నారన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,21,972, అందులో మహిళలు 1,13,551 కాగా, పురుషులు 1,08,414 మంది ఉన్నారు. థర్డ్ జండర్లు ఏడుగురు కాగా, పీడబ్ల్యూడీ 4,531 మంది కాగా, 80 ఏండ్లపై బడిన వారు 1716 మంది ఉన్నారు. యువ ఓటర్లు 8104 మంది ఉన్నారన్నారు.

**జిల్లాలో రూ.కోటి 41 లక్షలు నగదు సీజ్..**

మెదక్ జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో రూ.1.41.09. 480 నగదు సీజ్ చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మొత్తం 55 కేసులు నమోదు కాగా, రూ.1,41,09,480 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. అయితే 55 దరఖాస్తులు రాగా, అందులో 41 దరఖాస్తులను పరిశీలించి పత్రాలు సరిగ్గా ఉన్న వాటిని విడుదల చేశామని చెప్పారు. ఇదిలావుండగా ఎంసీసీ ద్వారా రూ.12 లక్షల 920 నగదును ఎఫ్ఎస్‌టీ ద్వారా సీజ్ చేశామని తెలిపారు. ఇందులో రూ.1,31, 63,647 నగదును పోలీస్ డిపార్ట్‌మెంట్ సీజ్ చేసిందన్నారు. 27690 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. మొత్తం ఎంసీసీ ఆధ్వర్యంలో 30 దరఖాస్తులు వచ్చాయని, సీ.విజిల్ ద్వారా 22 దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు.

**జిల్లాలో రెండు నియోజకవర్గాలు..**

జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఈ నెల 3న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, సామగ్రి సర్వం సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. అభ్యర్థి నామినేషన్‌లో అఫిడవిట్‌లో ఫామ్ 26, ఫామ్ ఏబీ నింపాలని, ఒక అభ్యర్థి 4 సెట్ల నామినేషన్లు వేయాలని, అభ్యర్థి డిపాజిట్ ఫీజు జనరల్ అభ్యర్థికి రూ.10,000, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థికి రూ. 5000గా ఈసీఐ నిర్ధారణ చేసిందని, నామినేషన్ వేసే అభ్యర్థి సరైన పత్రాలు సమర్పించాలని సూచించారు. నామినేషన్‌కి వచ్చే వాహనాలు ఆర్వో కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో నిలపాలని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి వివరాలు KYC (know your candidate app )ద్వారా తెలుసుకోవచ్చని, గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ నుంచి KYC డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. అనంతరం kyc పోస్టర్‌ను విడుదల చేశారు.

**నామినేషన్ షెడ్యూల్ ఇలా..**

- 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ
- ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకే నామినేషన్ల స్వీకరణ
- 13వ తేదీన అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన
- 15న ఉపసంహరణ గడువు, తుది జాబితా ప్రకటన
- 30న ఉదయం 7 నుంచి 5 గంటలకు పోలింగ్
- డిసెంబర్ 3వ తేదీన ఎన్నికల ఫలితాల ప్రకటన

**సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్**

మెదక్ జిల్లా వరి ధాన్యం కొనుగోలు 2023–2024కు సంబంధించిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా రైతులు ఉపయోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ధాన్యం కొనుగోలుకు 2023–24కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్‌ను సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్లు రమేశ్, వెంకటేశ్వర్లు కలిసి ప్రారంభించారు. కంట్రోల్ రూమ్ రోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సేవలను రైతులు వినియోగించుకొని ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9281103685 కు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీవో కరుణ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మరావు, సివిల్ సప్లయ్ మేనేజర్ హరికృష్ణ, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ ఎండీ సాధిక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**రూ.కోటి 99 లక్షల 25వేలు సీజ్.. : ఎస్పీ**

జిల్లాలో రూ.1,81,55,708 నగదును సీజ్ చేశామని జిల్లా ఎస్పీ రోహిణిప్రియదర్శిని తెలిపారు. అంతేకాకుండా 2503 లీటర్ల మద్యాన్ని కూడా సీజ్ చేశామని, పీడీఎస్ రైస్ 570 క్వింటాళ్లు సీజ్ చేశామని, మొత్తంగా రూ.1,99,25,988 విలువ ఉంటుందని చెప్పారు. ఎంసీసీ ఫిర్యాదులలో 30 ఫిర్యాదులు వచ్చాయని, సీ-విజిల్ ద్వారా 22 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. వివిధ రాజకీయ పార్టీలు డోర్ టు డోర్ ప్రచారం, హెలికాప్టర్, హెలిప్యాడ్, పార్టీ ఆఫీస్, స్ట్రీట్ కార్నర్ మీటింగ్, ర్యాలీ, వాహనాల పర్మిషన్, వివిధ రకాల పర్మిషన్లు మొత్తం 110 వచ్చాయని అందులో 48 అనుమతి ఇచ్చామని, 12 అనుమతి నిరాకరించామని, పరిశీలనలో 25, పెండింగ్‌లో 25 ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్వో అంబదాస్ రాజేశ్వర్, నర్సాపూర్ ఆర్వో శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు .